రాగం: అభేరి

తాళం: ఆది

భక్తికొలదివాడే పరమాత్ముడు

భుక్తిముక్తి దానేయిచ్చు భువి పరమాత్ముడు

1. పట్టినవారి చేబిడ్డ పరమాత్ముడు

బట్టబయటి ధనము పరమాత్ముడు

పట్టుపగటి వెలుగు పరమాత్ముడు

ఎట్టనెదుటనే వున్నాడిదె పరమాత్ముడు

2. పలుకులలోని తేట పరమాత్ముడు

ఫలియించు నిందరికి పరమాత్ముడు

బలిమి శ్రీవేంకటాద్రి పరమాత్ముడు

ఎలమి జీవులప్రాణమీ పరమాత్ముడు